


# నాగారంలో ప్రజా పాలన విజయోత్సవం

- పాఠశాల నుండి అర్బన్ డే ర్యాలీ
- మహిళా సంఘ సభ్యులకు 2 కోట్ల 36 లక్షల చెక్కులు పంపిణీ
- పాల్గొన్న నాయకులు, అధికారులు

**కీసర, డిసెంబర్ 3 (నేటి ప్రస్థానం) :** నాగారం మున్సిపాలిటీలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా అర్బన్ డే ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. అనంతరం గంటలకు ప్రజాప్రతి నిధులతో, మహిళా సంఘాల సభ్యులు, ఉద్యోగులతో కలసి ప్రభుత్వ పాఠశాల నుండి ఎం.వై.ఆర్ ఫంక్షన్ హాల్ వరకు అర్బన్ డే ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అర్బన్ డేలో భాగంగా పారిశుధ్య కార్మికులకు భద్రతా పరికరాలు/పీపీఈ కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు సన్మానం, ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా చైర్మన్ కౌకుట్ల చంద్రరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా పాలన విజయోత్సవ సందర్భంగా అర్బన్ డే కార్యక్రమం లో భాగంగా పారిశుద్ధ కార్మికులకు హెల్త్ చెకప్, పారిశుద్ధ కార్మికులకు సన్మాన కార్యక్రమాలు, మహిళా సంఘ సభ్యులకు 2కోట్ల 36లక్షలు చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, ఎన్ఐఎన్ నుండి రుషికేశ్ పండ, మహిళా సంఘం మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.






